## మన కుక్కలసంగతి మీకేంతెలుసునని అలా తీసిపారేసున్నారు ?

# వెంకన్న తాత కుక్క

[నిజంగా జరిగిన కథ]

"ఆకుక్కని మావెంకన్నతాత భైరవుడూ అని పిలుస్తూ ఉండేవాడు ఎప్పుడూను. ఒకోసారి మావెంకన్నతాత పిలిచే ఆపిలుపులో ఏదో అపురూపం, అసామాన్యం- ఒకదాతని అర్థి పిలిచే దీనత్వం- ఒక రక్షకుణ్ణి రక్షితుడు పిలిచే కృతజ్ఞత- ఒక తండ్రి ప్రతిభావంతుడైన కొడుకుని పిల్చే గర్వంతోకూడిన వాత్సల్యం- యివన్నీ గోచరిస్తూ ఉండేవి."

రచయిత :

కోరుకొండ సత్యనారాయణ, బి.యే.,బి.ఎల్.

ఆనాడాదివారం. సాయంకాలం టిఫిన్ పట్టించి నాయరుకొట్లో నాలుగు కిళ్ళీలుకొని నములుకుంటూ మాయూనివర్సిటీక్లబ్బునుంచి చైనాబజారువరకూ వచ్చి ట్రిప్లికేన్ బస్సులో పడ్డాం- బీచ్చికి పోదామని- నేనూ, మావిఠ్ఠలూ, చౌదరీ, సోమనాథమున్నూ. నేనూ చౌదరీ ఎఫ్. యల్ చదువుతూఉన్నాం. విఠ్ఠల్ లిటరేచరుఆనర్సు ఫైనలియర్ చదువుతున్నాడు. సోమనాథం ఎకనమిక్సు డిప్లొమా కోర్సుకి చదువుతూ పరీక్షకొచ్చి నాకు గెస్టుగా ఉన్నాడు. అలా బస్సుదిగి ఎక్వేరియందగ్గర నడకపుచ్చుకుని ఇలియట్సురోడ్డుదాకా వెళ్లాం- అటుచూస్తూ ఇటుచూస్తూ ఆమాట యీమాట చెప్పుకుంటూను. అంతవరకూ వెళ్ళి అక్కడ ఇసుకలో దిగబడి నీటిఒడ్డుకు పోయి ఆఒడ్డున పడేసిఉన్న తెప్పలమీద కూచున్నాం- నేనూ, సోమనాథం ఒకతెప్పమీద; చౌదరీ, విఠలూ మరోకదానిమీద. అప్పటికి ఆరు, ఆరున్నరయిఉండొచ్చు. సూర్యుడప్పుడప్పుడే అస్తమిస్తూ ఉన్నాడు. త్రయోదశీ చంద్రుడింకా వెలవెలబోతూనే ఉన్నాడు వెలిమబ్బుతునకా అన్నట్టు, ఆకాశంమీద బారన్నర రెండుబారలకు పైగాను. మేమూ అలా ఒకటిరెండు నిముషాలు కూర్చుని ఉంటాం ఏమి ఉపక్రమించడానికీ తోచకుండాను. ఇంతట్లో ఆనీటిఒడ్డునే ఒకదొర, దొరసాని, వాళ్ళవెంట ఒక కుక్క మాకెదురుగానే నడచిపోతూ ఉన్నారు- కుక్క అని సామాన్యంగా అన్నానేగాని అదిమాత్రం కుక్కన్నా కుక్కగాదు. సాధారణంగా ఎప్పుడోగాని అల్లాంటి కుక్కలు మన కళ్ళబడుతూ ఉండవు. నల్లటి జపానుబ్లేక్‌ను మించిన రంగుతో ఒళ్ళంతా దట్టంగా కప్పేసిన బొచ్చు- నీలాల్లా మెరిసేకళ్లు- ఇంచుమించు ఒక అడుగు పొడవుంటయ్యా అన్నటున్న చెవులు- ఎగురుతూ, దుముకుతూ, చెవులు అల్లల్లాడిస్తూ, నాలుక వేలాడేస్తూ, నడకా పరుగూగాకుండా కదందొక్కినట్టు కలకల్లాడుతూ పోతూన్న ఆగమన విలాసం, సాధారణంగా నేను నిలవబడితే నా మొలబంటిదాకా వచ్చేటంత ఎత్తూ ఉన్న ఆకుక్కని తదేకదృష్టితో చూడకుండా ఉండలేక పోయ్యా- అది కనబడుతున్నంతవరకూనూ- అలాచూస్తూ నేనే మొదట చూచేవోయ్ చౌదరీ! దీని తస్సాదియ్యా ఎలా ఉందో

ఆకుక్క అన్నాను.

ఉండడమేమిటి- ప్రళయభైరవుడిలా ఉందిలేమరి. ఏ యేభైమంది బందిపోటు దొంగలనైనా సరే ఆకుక్కొక్కటే టకాయించి ఆపెయ్యగలదన్నమాట. అయినా కుక్కలంటే ఆ దేశపు కుక్కల్లే మరి. ఇదిగూడా ఏన్యూఫౌండులాండుకుక్క అయిఉంటుంది. మనదేశంలో మచ్చుకి చూద్దామంటే దొరకదుగదా ఇలాంటికుక్క- అన్నీ ఊరకుక్కలే- చచ్చుకుక్కలే- ఉచ్ఛిష్టం తినుకుంటూ, అసహ్యామేసుకుంటూను అన్నాడు చౌదరి.

ఇంతలో మా సోమనాథం అందుకుని నిజమే కుక్కలంటే అక్కడివే కుక్కలు. వాటిప్రతిభే ప్రతిభ వాటిజాతే జాతి- ఆ దేశాల్లో అవి ఎంతో సహాయంచేస్తూ ఉంటాయట మనుష్యులికి- ఒక వేటలో ఏమిటి, యుద్ధంలో ఏమిటి, దొంగల్ని డిటెక్టుచెయ్యడంలో ఏమిటి ఆలప్సు పర్వతాల్లో ఏటేటా చలికాలంలో ఎంతమందినో రక్షిస్తాయట. మంచులో కూరుకుపోయిన వాళ్ళని ఈకుక్కలు. అని యింకా ఏమిటేమిటో అనబోతూ ఉంటే యింతవరకూ పెదవి విప్పని మా విఠల్ ఒక్కసారి మేము ఉలిక్కిపడేటట్టు "చాల్లెండోయి మీ పొగడ్తలూ, మీరూను. మనదేశంలో నూటికి తొంభైమంది కిదో జబ్బు. స్వఅన్న ప్రతిదాన్ని నిరసించడం- పరఅన్న ప్రతిదాన్ని పొగిడెయ్యడమూనూ- ఒక ఆలోచనా- పాలోచనా లేకుండాను. మనదేశంలో కుక్కలసంగతి మీకేం తెలుసునని అలా తీసితీసి పారేస్తున్నారు. మన దేశంలో కుక్కల్నికూడా వాళ్ళలాగే జాతికొద్దీ ఏరి. శ్రద్ధగా జాగ్రత్తగా పెంచి- వేట మొదలయినవి ఏపనికి కావాలో ఆపనికి మప్పి అప్పుడవి వాటివిధి నిర్వర్తించలేకపోతే అనాలిగాని ఊరికే మంచీ, చెడ్డా లేకుండా విమర్శించెయ్యడమే. పైగా కొంచెం ఆలోచించా

[మిగతా ౩౧౪ పుటలో.





నూతన ఆవిష్కారం......!!

అద్భుతమైన కానుక !!......

అఖిలభారత కుష్ఠులోకానికి అందుబడిలో వుండి, ఆరోగ్యసంపద ప్రసాదింపగల

ఏకైక ఔషధం

"లెప్పర్ క్యూర్" (రిజిష్టర్డు)

ఖండాంతరవాసులు సైతం సేవించి కీర్తించారు !!

మేహ, కుష్ఠు, చర్మరోగాలు దుల్లగొట్టేది ఇదివక్కటే మందు...!!

బ్రాంచీలు: (1) గాంధినగరం, బెజవాడ.
(2) 144, బ్రాడ్వే, మద్రాసు.
(3) రాణీహాట్, కటకం.

లక్ష్మీ అండ్ కో, (రిజిష్టర్డు)
H.O. వాల్తేరు, ఆర్. యస్. పోస్టు.

# వెంకన్న తాత కుక్క

(౩౦౨-వ పేజీ తరువాయి.)

గాంటే మన దేశంలో కూడా ఈ
కుక్కలకి ఒకప్పుడు ఎంతో ప్రాఖ్యత, ఆదరణ ఉన్నట్టు- అవి ఎంతెంతో ఘనకార్యాలు చేసి ...ట్టూ కనబడుతుంది. విక్రమార్కుడి టయిములో ఒక వర్తకుడి ప్రాణం రక్షించినట్టు- అతడిని దాయాదుల బారినుంచి కాపాడినట్టు ఒక కథగూడా ఉంది. అతడు దాన్ని బంగారుగొలుసుతో కట్టి పంచభక్ష్యాలు పెట్టి పెంచేవాడని కూడాను. ఇంతెందుకు? మన మనుచరిత్రలో పెద్దనగారి. వేటవర్ణనే సాక్షి. ఆకుక్కలకి ఆకాలపువారు పెట్టుకున్న ముద్దుపేరులే సాక్షి- ఆకాలంలో కుక్కలకుండే మర్యాదలే- వాటి ఆవశ్యకతకీ-వాటి యెడల మనవారు చూపే ఆదరానికీనూ. ఇప్పటికీ రాజుపాళయం క్షత్రియులదగ్గరున్న కుక్కలంటే మోజుపడనివారు- వాటి ఆకారం, వాటి ప్రతిభ మెచ్చుకోనివారు లేరు గదా! ఇప్పటికీ మన దేశంలో ముఖ్యంగా మన తెలుగునాడులో అల్లాంటి ఉత్తమజాతికి చెందిన కుక్కలున్నాయని నా నమ్మకం.

అయితే అవి క్రమంగా నశించి పోతూ ఉండొచ్చు- మన ప్రాలుమాలికవల్ల అశ్రద్ధవల్లానూ. ఇంతెందుకు? నేను విన్నసంగతొకటి చెబుతా వినండి ఈ సందర్భంలో.

నేను వినడమేగాదు మరి ఆకుక్కని నాకళ్ళతో చూచాను కూడాను అన్నాడు- అయితే చెప్పరా అన్నాం ఏకకంఠంతో- ఏమంటే ఏదన్నా చెప్పాలంటే మావిక లేచెప్పాలి- కూర్చున్నవాళ్ళు లేవకుండా వేళాపాళకూడా తెలియనియ్యకుండా చెప్పేవాడు. అంతా విన్నాక వాడు చెప్పింది కథా, నిజమా అనిపించేది. వాడు ఏదిచెప్పినా రెండిటికి తేడా తెలిసేదికాదు. అట్టివిక ల్ ఇప్పుడు అలా మామాటందిపుచ్చుకుని యిలా మొదలెట్టాడు.

"ఇప్పటికి సుమారయిదారేళ్ళయి ఉంటుంది. అప్పుడు నేను స్కూలుఫైనలు చదువుతూ ఉండేవాణ్ణి, రాజమండ్రీ వీరేశలింగంగారి హైస్కూలులో, మాపెద్దమ్మగారింట్లో భోంచేస్తూను. మానాన్నగారు అప్పటికయిదారేళ్ళుగా అడ్డదీగలలో పారెస్టు రేంజరుగా ఉంటున్నారు. నేను క్రిస్టమసుకి ఆఏడు ఇంటికెళ్ళి పండగళ్ళేదాకా, సెలవులున్నయి గదా అని అక్కడే ఉండిపోయాను. అడ్డదీగలంటే ఆచుట్టుపట్ల మన్యానికంతా మహాపట్నమన్నమాట. యెల్లవరం తాలూ

# త్రిలింగజననీ దివ్యపతాకం

రా రేలా - రా రేలా
　　ఆర్ధుం లింకా - రా రేలా
స్వతంత్రలోకం గనరేలా !
జననీదాస్య శృంఖలయుగళము
　　ఛేదింపని మనబ్రతుకేలా
　　మగబ్రతుకేలా
కాకతివీరుల కత్తులతళతళ
　　తెలుగుగుండెలే మరచినవా
　　రా రేలా - రా రేలా
. . .　　. . .　　. . .
తెలుగుసింగముల తీవ్రగర్జనాల్
　　దిగంతములమూర్మ్రోగినవే.
గణగణగణమను ఘంటారవములు
దేవతలను మేల్కొల్పినవే
　　రా రేలా - రా రేలా-
. . .　　. . .　　. . .
త్రిలింగ జననీ దివ్యపతాకం
తెలుగుకోటలో నిల్పుటకే
　　తెలుగుపౌరుషం చూపుటకే
　　తెలుగుజాతి నిర్మించుటకే
　　రండీ ఆంధ్రులు
　　లెండీ వీరులు
మీసందువ్వే - మగవారంతా
రోసంజూపే - నరపతులంతా
లెండీ రండీ - ఈ-నా-డే
　　జై - జై - జై.

కా తాహశ్శీలుదారూ మొదలయినవాళ్ళంతా అక్కడే ఉంటూ ఉంటారు. మన్యానికి వెల్లడికీ మధ్య వర్తకమంతా ఏలేశ్వరం తప్పిస్తే అక్కడే విస్తారంజరుగుతూ ఉంటుందని చెప్పాలి. వెల్లడినుంచి వెళ్ళిన మన్యపు వర్తకులుగూడా చాలామంది స్థిరపడిపోయారక్కడ- ఆకొండగాలికి, ఆవాగుసీటికి, ఆమన్యపు జ్వరానికి అలవాటుపడిపోయి. అల్లాంటివాళ్ళల్లో ఒకడు మావెంకన్నదొర. వెంకన్నదొర ఎదో సామాన్యసంసారి- తనకు కొండవంచనున్న 10, 12 ఎకరాలకొండ్రచేసుకుంటూ దానితోపాటు కలపవర్తకంగూడా చేస్తూ ఉండేవాడు. వెంకన్నదొరకి అప్పటికి ఒక 50 ఏళ్లుంటాయి- ఏ[illegible] ముసలాడుగా కనపడకపోయి[illegible]టికీ మేముమాత్రం——నేనూ, [illegible] తమ్ముడూనూ- వెంకన్నతాత అంటూ ఉండేవాళ్ళం- వేరేవరసదొరక్క, వెంకన్నతాత మిద్దెవేసిన తాటాకిల్లు మాబంగళా కెదురుగానే ఉండటం మూలాన్న- మానాన్నగారి దగ్గిర కతడు తరచు కలపవ్యాపారం విషయంలో వస్తూఉండడంచేత- మేము అతడి మనుమళ్ళతో (కూతురుకొడుకుల్తో) ఏదో కలసి మెలసి ఆడుకోవడంచేత- వాళ్ళతోపాటు కలిపి-మాకూ, వెంకన్నతాత రాత్రిళ్ళు ఆకథ, ఈకథ- ఆకోయదొర ప్రతాపం, ఈకొండదొర పితూరీ- ఇలాంటివి చెపుతూ ఉంటంమూలాన్న- వెంకన్నతాతంటే మాకు చాలా చనువు స్వాతంత్ర్యం ఏర్పడినయి. ఇంతకీ చెప్పొచ్చే అసలు సంగతేమిటంటే- మా వెంకన్నతాతదగ్గిర మాంచి బారీ వేటకుక్కొకటుండేది- నేను చెప్పేనాటి కది బాగా ముసలిదయిపోయింది లెండి- అయినా అప్పటికీ దాన్ని చూస్తే మాకు చాలా భయమేసేది- దానిదగ్గి రెవరూ మనిషి లేకపోతే ఆ గుమ్మంలో అడుగుపెట్టడానికి భయంగా ఉండేది. సాధారణంగా అది బాచాదని బా

# ఆంధ్రుడు

అందరు ముందుకు ఉరకలు పెడుతూ
అందరు పై పైకెగురుచు నుంటే
ఆంధ్రుండ చటనె అగాడేమి?
ఆంధ్రుడు ముందుకు సాగడదేమి?
ఉడికే నెత్తురు——ఉబికే కండలు
గాఢాఘాతములోర్చే శక్తీ
ఆంధ్రుని తనువున లేవా?
మరిగే మనసూ- కరిగే హృదయం
విషమసమయముల విచక్షణమ్మూ
ఆంధ్రుని లోపల లేవా?
కాల్చే తేజం- చీల్చే జ్ఞానం
విజయముగొనగల విజ్ఞానం
ఆంధ్రునివ్యక్తిని లేవా?
అమృతము చిలికే- తేనెలుఒలికే
భావవీధిను త్తేజముజేసే
కవికోకిలములు లేరా?
అనిమొనకంపే- విధి బోధించే
పతినైనను పురుషోత్తులుపలికే
వీరపత్నులే లేరా
(నేడా ధీరపత్నులే లేరా?)
అహరహమ్మును- అరువదిగడియలు
కాయముదాచక కష్టించే
మన ఆంధ్రకర్షకులు లేరా?

కుడిచిన కూడూ- త్రాగిన గంజీ
నీరై పారగ స్వసుఖము లెరుగక
చెమటలనోడ్చే కార్మికబృందము లేదా?
భారతఖండం- బంధవిముక్తికి
భోగభాగ్యముల బుగ్గినిబోసి
కౌపీనంబులె గతిగా బ్రతికే
త్యాగమూర్తులే లేరా?
వేదాంతమ్మున- వైదుష్యమునకు
ఖండఖండముల ఖ్యాతినిబడసిన
ఖండాంతరముల జ్ఞానముజల్లే
మేధావులు లేరా?
అంతయులేనీ- అంతరాళమున
పరువులువెట్టే ప్రచండతేజం
పరమరహస్యం ఛేదించిన
పటుశాస్త్రవేత్తలే లేరా?
సామ్రాజమ్ముల- సృష్టినిలిజేసి
సామ్రాజ్యమ్ములు- పుష్టిగజేసి
సామ్రాజ్యములోక- ప్రజ్ఞతో నేలిన
అఖండప్రతిభులు లేరా
(నేడా అఖండప్రతిభులు లేరా)
తెలుంగు కత్తీ తీక్ష్ణదీధితులు
ఆంధ్రునిశత్రుల అంధులజేయగ
రణమ్ముజేసిన- రణశూరులు లేరా
(నేడారణధీరులు లేరా)

-కోరుకొండ సత్యనారాయణ, బి.యే., బి.ఎల్.

రెడు పొడుగుందా అనిపించేది- లేచి అది ఒక్కసారి ఒళ్ళుసాచుకుంటేను. దానినఖము నాగుప్పెట్లో యిమిడిపోద్దేమో చూద్దామనుకునేవాణ్ణిగాని దానిదగ్గిరకెళ్ళడానికి ధైర్యంచాలీదికాదు- మూతి చాలా సన్నమేగాని నోరుతెరిస్తే మాత్రం నాతలకాయ దూరిపోతుంది. కళ్లు మిలమిల మెరుస్తూ ఆముసిలితనంలోనే ఎంతో కాంతివంతంగా ఉండేవి- ఆకుక్కని మా వెంకన్నతాత భైరవుడూ అని పిలుస్తూ ఉండేవాడు ఎప్పుడూను. ఒకోసారి మా వెంకన్నతాత పిలిచే ఆపిలుపులో- ఏదో అపురూపం, అసామాన్యం- ఒకదాతని అర్థి పిల్చే దీనత్వం- ఒక రక్షకుణ్ణి రక్షితుడు పిలిచే కృతజ్ఞత- ఒక తండ్రి ప్రతిభావంతుడైన కొడుకుని పిల్చే గర్వంతోకూడిన వాత్సల్యం- యివన్నీ గోచరిస్తూ ఉండేవి- తాత ఈ భైరవుణ్ణి ఇంతెందుకు ప్రేమిస్తున్నాడా- ఎంత భైరవుడని ముద్దుగా పిల్చుకోంటున్నా కుక్క కుక్కేగదా అనుకునీవాణ్ణి. మా వెంకన్నతాత దానికి స్నానంచేయించిగాని తనుస్నానంచేసీవాడు గాడు- దాని కంచంలో అన్నంపెట్టిగాని తను ముద్దెత్తీవాడుగాదు- చలికాలమొస్తే దాన్నొక చిన్న నులక మంచంమీద పండబెట్టి పైన కంబెళీకప్పి క్రింద కుంపటీపెట్టిగానీ తను పడుక్కునీవాడుగాడు. ఇదంతా చూస్తూఉన్నప్పుడల్లా నాకు చాలా ఆశ్చర్యంవేసి అప్పుడప్పుడు మా తాతనడిగితే అత డదోక మోస్తరు గొంతుకతో- అయ్యో, నాయనా! ఈ నా భైరవుడి మూలాన్నే యింకా నాకీభూమిమీలో నూకలున్నాయి. ఈ భైరవుడి ధర్మాన్నే మీ వెంకన్నతాత- మీకు యీనాడు ఈ కధలు చెప్పడం- ఈమాట్లాడడమూనూ. నా భైరవుడే నాకు దిక్కవకపోతే ఈపాటి కెప్పుడో ఈప్రపంచం మీ వెంకన్నతాతని మరచిపోయిఉండును. అంటూ ఉండేవాడు- అంతేగాని విశదంగా ఎప్పుడూ ఏసంగతి చెప్పలేదు- నేను మాట్లసందటినో, కధల కుతూహలాన్నో అంతకుపైని తెరిచి అడగనూలేదు-

ఆనాడు- నేను పైనజెప్పిన సంవత్సరం- భోగిపండగ ఆవేళ పెందరాళే ఫలహారంచేసి- రాత్రి సుమారు 7, $7\frac{1}{2}$ గంటలయి వుంటుంది. తాత వాళ్ళరుగుమీద కుంపట్లో చలిమంటవేస్తూ వుంటే నేనూ, మా తమ్ముడూ వెళ్ళి కూచున్నాము. తాత మనమళ్ళప్పటికే సర్దుకున్నారు. భైరవుడు ఆవేళ తాతపక్కని చలికాగుతూ ఉన్నాడు- భైరవుణ్ణక్కడ చూడగానే నాకుతూహలం రెట్టించింది. తాతకి భైరవుడిమీ దింత ఆప్యాయమెందుకో ఆవేళ అడిగి తెల్సుకో

# ఆ కాళ రాత్రి

ఆ కాళరాత్రిని
ఏకాకినై నేను
ఎకడికో పోతుంట
ఆకాశమార్గాన
ఏకమై తారకలు
నాకేసిచూచి
'పక్క'మని నవ్వినై.

*　　*　　*

ఏకాంతముగ తాము
రాకాశిమూకలు
తమకేమి ఆనందమో
ఏకమై అవియన్ని
నాకేసిచూచి
'పకపకా' నవ్వినై.

*　　*　　*

వెనుక వృక్షంబుపై
రెక్కలను కొట్టుకుని
ముక్కు ముందుకుచాచి
ఒక పక్షిరాజయ్యో
నాకేసిచూసి
'అక్కుక్కు' అనుచూ
వెక్కిరింపసాగింది.

*　　*　　*

ప్రక్క ప్రవాహంబు
పెక్కుడగు ప్రోతలతో
మిక్కిలీచింతతో
ఎక్కుడగు దుఃఖమున
నాకేసిచూసి
'వెక్కు'మని ఏడ్చింది.

*　　*　　*

ఏకమైదీపాలు
కాకమై కడుగుంద
లోకమును లాలింప
ఎక్కువగు దుఃఖమున
నాకేసిచూసి
'వెక్కి వెక్కి' ఏడ్చినై.

—భమిడిపాటి

వాలనుకున్నాను. మాతమ్ముడేదై నా కథచెప్పు వెంకన్నతాతా అంటూంటే ఇంతట్లో నేనందుకుని కథకేంగాని తాతా మీభైరవుడు నీప్రాణం కాపాడాడంటూ ఉంటావే- నిన్నేదో రక్షించాడంటావే అదేదో- ఎలాజరిగిందో చెప్పాలి తాతా నువ్వీవేళన్నాను- తాతేమనుకున్నాడో అలాగే నాయనా! మాభైరవుడి ఆనాటిచర్య కూడా ఒక కథలాగే ఉంటుంది- కథా! కథ కంటే కూడా యింకా ఎంతో అద్భుతంగా- అందంగా ఉంటుంది నాయనా- మరి వినండి అంటూ మొదలెట్టాడు.

ఆవేళకూడా యిలాగే భోగి పండుగ- ఇప్పటికి సుమారు 12, 13 ఏళ్ళయి ఉండొచ్చును. మంచి వయసుబలంలో ఉన్నాను. నేనారోజుల్లో చాలాజోరుగా వేటాడేవాణ్ణి. ఒకదుప్పులుగావు, కణుసులుగావు, పులులుగావు, అడివిపందులుగావు! ఒక్కదెబ్బకి- తప్పితే రెండోదెబ్బం తామని పడిపోవలసిందే ఒకమ టొగ్గడంలోగాదు- ఒకగురి చూ డ్డంలోగాదు- ఒక వెంటదరిమి వేటా డ్డంలోగాదు-ఆరోజుల్లో మనపేర టే మోగేది యీచుట్టుపట్ల. ఏక క్టరు దొరొచ్చినా నన్ను తీసుకెళ్ళ కుండా వెళ్ళేవాడుగాడు ఈప్రాం తాల్లో వేటాడ్డానికి. ఆటయిములో మాభైరవుడు- మాభైరవుడు కూడా మంచివయసులో- పిక్క బలంలో ఉన్నాడు. ఆరోజుల్లో మా భైరవు డొక్కమొరుగు మొరు గాడంటే అడివంతాదద్దరిల్లేది- సిం హగర్జనకి దద్దరిల్లినట్టు. పులులు, పందులే అదరిపడేవంటే- పరుగు పెట్టాడంటే ఒకజంతువు వెంటబడి పరుగెడుతున్నాడా- ఎగిరిపోతునా డా అనిపించేది. ఇప్పుడే మున్నాది

[ఇంకా వుంది

# ఏమిమతం, ఏమిపురాణం.

ఏమిమతం, ఏమిపురాణం
తల్లిని తనయుని ఒకడే
వివాహమాడటమా?
ధర్మం న్యాయం అక్కరలేదా?
చేపా దేవుడే
కూర్మం దేవుడే
పందీ దేవుడే
రాయిరప్పా దేవుళ్ళైనా?
సిగ్గయినా లేదా వీటికి
ఏమిమతం ఏమిపురాణం—
కుక్కకు నక్కకు పుట్టిన
వారలు భూసురులేనా?
దేవతలట దేవుళ్లట,
ఇంద్రియ నిగ్రహమేలేదే?
ఏమిమతం ఏమిపురాణం—
తండ్రిమాటవిని తల్లిజంపుట
తల్లిమాటవిని తండ్రింజంపుట
ఇదేనాధర్మం?
తనసత్యంకోసం
భార్యాబిడ్డల
ప్రాణంతీయటమా?
ఇదే నామతం నేర్పేది?
ఏమిమతం, ఏమిపురాణం—
పతులకోసం తొడనుకొయ్యటం
ఆత్మవిజ్ఞానమే లేదే?
ప్రాణంకోసం
గాజులుధరించుట
ఇదే నాధైర్యం?
రాజత్త్వం! స్వార్థత్యాగం?
ఏమిమతం ఏమిపురాణం—
దేవుళ్లల్లోగూడా
మనలోవలె తగవులట
జారుడు స్వర్గాధిపతియట
అసత్యమాడేవాడు
వీరదాత!
అనుకరణార్హుడు!
ముఖాన నామం
చేతిలో పురాణం
నోట్లో రాముడు
మోక్షమిస్తాయట
లౌకికమతంబట
ఏమిమతం ఏమిపురాణం—
సంస్కృతంవద్దూ
ధర్మంవద్దూ
ఏమీవద్దూ
మీధనం పారులకిస్తూ
దాసులుగానుండండి
అనికూద్రుల నడుగుతాయి
ఏమిమతం ఏమిపురాణం.

—ఇ. శ్రీనివాసులురెడ్డి.

Printed at the Andhrabhumi Printing Works, 36 Mukatal Street. Vepery P.O, Madras,
Editor & Publisher: Andra Seshagiri Rao. B.A.

## మన కుక్కలసంగతి మీకేంతెలుసునని అలా తీసిపారేసున్నారు ?

# వెంకన్న తాత కుక్క

(గతసంచిక తరువాయి.)

[నిజంగా జరిగిన కథ]

"ఆకుక్కని మావెంకన్నతాత భైరవుడూ అని పిలుస్తూ ఉంటేవాడు ఎప్పుడూను. ఒకోసారి మావెంకన్నతాత పిలిచే ఆపిలుపులో ఏదో అపురూపం, అసామాన్యం- ఒకదాతని అర్థిపిలిచే దీనత్వం- ఒక రక్షకుణ్ణి రక్షితుడు పిలిచే కృతజ్ఞత- ఒకతండ్రి ప్రతిభావంతుడైన కొడుకుని పిల్చే గర్వంతోకూడిన వాత్సల్యం-యివన్నీ గోచరిస్తూ ఉంటేవి."

రచయిత:

కోరుకొండ సత్యనారాయణ, బి.యే., బి.ఎల్.

పాపం మాభైరవుడు ముసలాడై పోయి-ఆనాటి ఆవయసు ఆబలం ఆజవం ఆపరుగూ ఆలాఘవం- ఆనాటి భైరవుడింకా కళ్ళకి కట్టినట్టే ఉంటాడు- పరుగులెత్తుతున్నట్టే ఉంటాడు.

ఆనాడు ఆభోగిపండగనాడు. తెల్లవారగట్టేలేచి భోగిస్నానం చేసి బయటికొచ్చాను. దూరంగా పెద్దవీధిమొగలో భోగిమంట బ్రహ్మాండంగా మండుతోంది. మాయింటిముందు బహుళక్షీ చంద్రుడు అతినిర్మలంగా వెవెలుగు వెదజల్లుతూ ఉన్నాడు. నాయనా ఆవెన్నెలవెలుగు- ఆవెలుగులో మాయింటిముందు గుబురుగాపెరిగిన చెట్టూ చేమా చూసేసరికి- అడివి, అక్కడ వేట తలపునబడి, ఆవేళ వేటకెళ్లాలని కోరికపుట్టింది.

కోరికంటే మరీగాఢమైన కోరిక వేటమీద అలా కోరిక పుట్టకేపోవాలి గాని పుట్టిందంటే వెళ్లితీరవలసిందే. అదీ ఒక వ్యసనమే- జూదంలా. అలవాటయిందంటే మానడం- ఆకోరిక జయించడం చాలాకష్టం. అలాఅనుకునీ అనుకోవడంతోపాటు బయలుదేరే సన్నాహంలో కూడాపడ్డాను. ఆఉత్సాహం అలాంటిది. మా ఆడది మొత్తుకుంటూనే ఉంది. ఈ భోగిపూటా ఈవేటేమిటి- ఈవేషవేమిటి- ఎవరన్నా పండగని ఇల్లు వాకిలిబట్టి ఏదో సంతోషంగా వుంటారుగాని దేముడో రాముడో అని అడివినిబట్టి పోతారాఅని. కాని యిల్లాంటిమాటలు చెవికెక్కుతియ్యా?

వేటమీద సరదా. ఒడిదుడుకు వయస్సు. వంట్లో ఉడుకురక్తం. ఛీ బయలుదేరేటప్పుడు ఒద్దని అపశకునం మాట్లాడకని ఒకగదుము గదిమా.

వెళ్లి కునుకుదీస్తూవున్న మా భైరవుణ్ణిలేపాను. మా భైరవుడు- నేనెందుకు లేపుతున్నానో ఒక్కచిటికిలో- నాపిలుపులోనే గ్రహించేసేవాడు. అలాలేచి ఒళ్లు ఝాడించి- తల ఆడించి- చెవులు విదిలించి. వొక్కసారి ఆవులించి నాలుకచాపి, ముడుచుకుని. కాళ్ళు సాచుకుని ఒక్కచూపు చూచాడు నావైపుకి ఉత్సాహంతో మెరిసిపోయే ఆకళ్ళతోటి- పదవయ్యా మరి వెళదాం అన్నట్టు. నేనేఅంటే నాకంటే పడిచచ్చిపోయ్యావాడు మాభైరవుడు వేటంటేను. మా భైరవుడిమెళ్ళో గొలుసు ఒక చేత్తో పట్టుకుని, మొల్లో కైజారు దోపుకుని, ఈలోపున మా ఆడది కట్టిన చద్దన్నంమూట తుపాక్కి

తగిలించుకుని, తుపాకీ ఆభుజంమీా దేసుకుని– దట్టించే పెట్టుకుని బయలుదేరీవాణ్ణి ఏ అవసరం ఎలాంటిదో అని– తోటాలపెట్టెగూడా మొల్లో భద్రపరుచుకుని గుమ్మం దిగి వీధింలో అడుగుపెట్టాను. అడుగుపెట్టేసరికల్లా ఒకపిల్లి యెదురుగావచ్చి యింట్లోకెళ్ళినట్టయింది.

ఈవెధవశకునానికి జడిసి యింతాయత్నంజేసుకున్న వేట మానుకోవడమేమిటని అయినా మనస్సు ఉండబట్టక ఒక అయిదు నిముషాలు అరుగుమీాద కూలబడి మళ్ళీ బయలుదేరాను. అప్పటికి టయిము 4½, 5 ఉండొచ్చు. అలా పోయిపోయి ఊరుదాటి అడివిని బడ్డాం, నేను మా భైరవుడూను, అతి ఉత్సాహంగా, ఈ అడివంతా మాకోసం మావేటకోసం పుట్టిందన్నట్టు.

మా భైరవుడు నాకూడా ఉంటే, నాయనా, పదిమంది పెట్టు. పదిమందితో వెళుతున్నంత ఉత్సాహం ధైర్యమూను నాకు మా భైరవుడితో వేటకెళితే. అలా అడివినిబడి –మంచి దట్టమైన అడివిలే– ఈపదేళ్ళ ఈమధ్యని ఎంత అడివి చెలిపేసారయ్యా మీానాన్నగారి డిపార్టుమెంటు– ఒక సన్నని ఫారెస్టు బాటగుండా పోతూఉన్నాం. వెన్నెల చెట్లసందుల్లోంచి ప్రసరిస్తూ కింద నవారునేసిన మంచంలా ఉంది తెల్లతెల్లగా, నీడనీడగాను. ఆ అడివిని అలాగు ఒక మద్దిమానులుగావు, చింతచెట్లుగావు, బూరుగువృక్షాలుగావు, పేము డొంకలుగావు, వెదురు డొంకలుగావు, ఊడుగు పొదలుగావు, చిన్న గుట్టలుగావు, పెద్దకొండలుగావు–దాటుకుంటూపోతూ ఉన్నాం.

ఇంతసేపూ మా భైరవుడు పసికడుతూనేఉన్నాడు నడుస్తూనే. నేలమూర్కొంటూనే ఉన్నాడు. కాని ఆవేళ అదేం ఖర్మమోగాని నాకుగాని, అతడికిగాని ఒక్కజంతువు జాడన్నా దొరకలేదు. అది వరకెప్పుడూ అంతసేపు ఏజంతువూ దొరక్కుండా ఉండలేదు. అలా కొంచెం ఆశాభంగంతోనే సాగిపోతూన్నాం.

బహుశ 5, 6 మైళ్లు నడిఉండొచ్చు. అప్పటికి కొద్ది '


# వైద్యగ్రంథములు

| | | | | | |
|---|---|---|---|---|---|
| అష్టాంగహృదయము సూత్రస్థానం | 6 | 0 | అనుపానమంజరి | 0 | 8 |
| ,, నిదానస్థానం | 2 | 0 | అనుపానరత్నాకరము | 0 | 12 |
| ,, చికిత్సాస్థానం | 4 | 8 | ,, మేలుప్రతి | 1 | 0 |
| ,, కల్పస్థానము | 2 | 0 | అనుపానతరంగణి | 0 | 12 |
| ,, ఉత్తరస్థానం | 6 | 0 | చికిత్సారత్నము, స్త్రీరోగ బాల రోగ చికిత్స | 1 | 4 |
| వైద్యచింతామణి రెండు సంపుటములు (అచ్చులో) | | | వైద్యామృతము (అజీర్ణమంజరి చేరినది) | 1 | 8 |
| సుశ్రుతము, శారీరస్థానము (ప్రాచీనము | 2 | 8 | వైద్యకాలజ్ఞానము | 0 | 4 |
| ధన్వంతరినిఘంటువు(సవరణప్రతి) | 2 | 8 | నాడీనక్షత్రమాల నాడీనిర్ణయము | 0 | 4 |
| వస్తుగుణపారము (గుణపారము) | 3 | 0 | రసరత్నసముచ్చయము | 2 | 4 |
| సర్వౌషధి గుణకల్పకము | 2 | 8 | బసవరాజీయము | 7 | 0 |

జ్యోతిష గ్రంథములు.

| | | | | | |
|---|---|---|---|---|---|
| యవనజాతకము | 0 | 8 | ఆరూఢరత్నసిద్ధాంజనము | 0 | 8 |
| జాతకాలంకారము | 0 | 6 | జ్యోతిషార్ణవనీతము | 1 | 8 |

పోకల. శేషాచలనాయని విరచిత వేదాంతగ్రంథములు.

| | | | | | |
|---|---|---|---|---|---|
| వసిష్ఠజనకసంవాదము | 0 | 8 | మహాపతివ్రతల కథలు | 0 | 6 |
| అచలసద్గురుసంకీర్తనలు | 0 | 8 | పండ్రెండురాజుల కథలు | 0 | 12 |
| జనకసులభసంవాదము | 0 | 8 | (కృష్ణబోధామృతము) | | |

చిలకపాటి. వేంకటరామానుజశర్మ విరచితము.

| | | | | | |
|---|---|---|---|---|---|
| కాళిదాసచరిత్ర ప్రకరణము | 1 | 8 | చమత్కారకథాకల్లోలిని 2-వ భా. | 0 | 12 |
| చమత్కారకథాకల్లోలిని 1-వ భా. | 0 | 12 | | | |

## పిడుగు వేంకటకృష్ణారావు పంతులు,

2/40, పెద్దినాయనిపీధి, మదరాసు.

గా తెల్లవారసాగింది. మంచు పడుతూఉంది. తొలివెలుగు ఆమంచుని చీల్చుకుంటూ చెట్టుమీద నుంచి చెట్టుకీ, గుట్టమీదనుంచి గుట్టకూ ప్రాకుతూ అడివంతా వ్యాపింపసాగింది. అప్పటికి సుమారు 6½, 7 గంటలు కావస్తున్నది. మేతకు పోయిన జంతువులు బరిమీద నుంచి తిరిగొచ్చి తమతమ తావులకు జేరుకునేటయిమది ఇప్పుడైనా ఏదైనా పడకపోతుందా అనుకుంటూ అలాసాగిపోతూ పోతూ, నూనె కాలవ సమీపించాం, నేనూ మాభైరవుడూనూ.

కాలవంటే మనుష్యులు తవ్విన కాలవగాదది. అదీ ఏరే కాని దానికాపేరొచ్చింది ఎలావచ్చిందో? ఆసంక్రాంతి రోజుల్లో ఆఏట్లో ఎదో అట్టడుగున అక్కడక్కడ మాత్రం నీళ్లుంటాయి. ఆ ఉన్న నీళ్ళయినా నీలమండలుదాటి రావు.

ఆ ఏటి ప్రాంతాల్లో ఒక పెద్ద పులి తిరుగుతూ ఉందని వినికిడిగా ఉండేది. ఇక్కడొక కోడె దూడని, అక్కడొక ఆవుని, ఇక్కడొక మేకని ఎత్తుకుపోయిందని చెప్పుకుంటూ ఉండేవాళు. అంతేగాని మనుష్యులకెప్పుడూ హానిజేసినట్టులేదు. నేనూ మాభైరవుడూ అలా ఆ ఏరు సమీపించి ఆఏటి యివతలిగట్టునే నడుస్తూ పోతూ ఉన్నాం ఆఖరకి అలాంటి పులన్నా ఏదన్నా కళ్ళబడితే కొట్టుకుని యింటికి పోదామని.

కాని మాభైరవుడికి అల్లాంటి వాసనకూడా తగిలినట్టులేదు. ఏమంటే ఏమాత్రం జంతువు పసి దొరికినా ఇక మాభైరవుణ్ణి పట్ట శక్యమయ్యేదిగాదు. మెళ్ళో గొలుసు తప్పించేదే కష్టమయ్యేది. యిలా వదిలామో లేదో ఉరక వేసుకుంటూ పరిగెట్టేవాడు మాభైరవుడు, జంతువుని తరుముతూనూ.

ఆవేళమట్టుకు ఏమీ లేకపోవడంవల్ల నాతోకూడా తాపీగానే నడుస్తున్నాడు భైరవుడు. అలా మేము ఆఏటిగట్టున మూడు నాలుగు ఫర్లాంగులు నడిచేసరికి ఒక చిన్నకొండ- కొండ అనేకంటే గుట్టంటే బాగుంటుం





నూతన ఆవిష్కారం......!!

అద్భుతమైన కానుక !!......

అఖిలభారత కుష్ఠులోకానికి అందుబడిలోవుండి, ఆరోగ్యసంపద ప్రసాదింపగల

ఏకైక ఔషధం

"లెప్పర్ క్యూర్" (రిజిష్టర్డు)

ఖండాంతరవాసులు సైతం సేవించి కీర్తించారు!!

మేహ, కుష్ఠు, చర్మరోగాలు తుడ్లగొట్టేది ఇదివక్కటే మందు...!!

బ్రాంచీలు: (1) గాంధినగరం, బెజవాడ.
(2) 144, బ్రాడ్వే, మద్రాసు.
(3) రాణీహాట్, కటకం.

లక్ష్మీ అండ్ కో, (రిజిష్టర్డు)
H.O. వాల్తేరు, ఆర్. యస్. పోస్టు.

దేమో- మూఁదారి కడ్డొచ్చింది. అడివిమాత్రం అంటే చెట్టూచే మా, పొదా డొంకా చాలాదట్టం గానే పెరిగుంది అక్కడ. సరేనని ఆగుట్టచుట్టి తిరిగి ఆపేటిబడ్డునే పో దాం, సీటివనరుకి ఈ ఏటొడ్డునే ఏ జంతువన్నా దొరకాలి అని అనుకుంటూ ఆగుట్ట తిరుగుతూ గుట్ట సగాని కొచ్చేసరికి అక్క డొక గొయ్యి ఆగుట్టవంచనే కనబడింది. గొయ్యిగదా అని తప్పుకుని తప్పుకుని నడుస్తున్నాం మేం.

కాని ఇంతట్లో ఏంపసికట్టాడో ఏమో మా భైరవుడు గొలుసు లాక్కోవడం మొదలెట్టాడు. నాకుకూడా ఆగోతిలోనుంచి మరమరధ్వని వినొచ్చింది- ఎవరో గురగుర ధ్వని చేస్తున్నట్టు, ఎవో పిల్లులు కస్సుబుస్సు అంటున్నట్టూను. దాంతో నేనూ కుతూహలం పట్టలేక ఆగోతిలోకి తొంగిచూచాను. చూస్తునగదా ఆగోతిలోపల కళ్లు విడీవిడని పెద్ద బావురుపిల్లులంత మూడు పులిపిల్లలు కనిపించాయి. బహుశ వాటిని పులి ఈని మూడు నాలుగు దినాలకంటె ఎక్కువయివుండదు. ఆపులిపిల్లల్ని అలాచూసేసరికి నాకెక్కడలేని సంతోషం పుట్టుకొచ్చింది. ఎంతో ఉత్సాహం కలిగింది. ఆ సంతోషంలో ఆఉత్సాహంలో నా ఒళ్ళే మరిచిపోయేను.

ఏమంటారా ఈ దిన మెంతో దుర్దినం ఒక్క వేటన్నా పడలేదు ఇంతసర్దా పడొచ్చినందు కనుకుంటూ ఉంటే యివి కళ్ళబడడం ఎంత ఆనందం! ఏశ్రమా లేకుండా మూడు కాబోయే భయంకర వ్యాఘ్రాలు మనచేతిలో పడ్డాయి. పైగా యిలాంటి సంఘటన నాకిదే మొదటిసారి. ఆకొత్త అనుభవం లోకూడా ఒక వింతసంతసం. ఇల్లాంటి పిల్లల్ని ఏ సర్కసువాళ్ళకో, జంతుప్రదర్శనశాలకో అమ్మితే మంచి డబ్బొస్తుందని విన్నానేమో అది తలుచుకునేసరికి నా సంతోషం రెట్టించింది.

ఇంతలో మా భైరవుడుకూడా గొలుసు బలంగా లాగేస్తుంటే పిల్లల్నిపసిఘట్టి, నేను ఆగొలుసు విప్పేసి భైరవుణ్ణి ఒదిలేసాను. నేనుపిల్లల్ని తీస్తూఉండగా తల్లి పులొస్తే కాస్తూ ఉంటాడని అలా భైరవుణ్ణొదిలేసి, తుపాకీ, తుపాకీనున్న చద్దన్నంమూటా ఆఒడ్డునపెట్టి, మొల్లో కై జారు దిగేటప్పుడు అడ్డొస్తుందేమోనని అదికూడా వాటి సరసనే భద్రంగాపెట్టి, నడుముకి పై గుడ్డ బిగించి, ఏమాత్రం లోతుంటుందో ఈ గొయ్యిని తిరిగి మళ్ళీ ఒకసారి పరీక్షించి,—ఉంటుంది ఒక నిలువున్నర రెండు నిలువులలోతని కొలతేసుకుని, ఆఒడ్డునే దూకడానికి వీలుగా చేతులానుకుని పాదాలమీద కూచుని ఆ పిల్లల్ని పైకిలాక్కొచ్చే ఉబలా

[మిగతా ౩౪౧-వ పేజీలో.




టి. సి. యెక్.

ఆభరణాలంకారపుటందాన్ని తెలుపడానికి అద్దమేల?

మెడ చెయినులు

2 సంవత్సరములు గ్యారంటీ. కాంతిలోను, వన్నెలోను, బంగారు చెయినుల కేమాత్రము తీసిపోవు. నలుపెక్కవు.

| పెద్ద సైజు | | చిన్న సైజు | |
|---|---|---|---|
| 1 పేట 1-కి రూ. | 7-0-0 | 1 పేట 1-కి రూ. | 5-0-0 |
| 2 పేటలు ,, | 14-0-0 | 2 పేటలు ,, | 10-0-0 |
| 3 పేటలు ,, | 21-0-0 | వి. పి. ఖర్చులు | 0-8-0 |
| 4 పేటలు ,, | 28-0-0 | | |

మా చక్కని బొమ్మల క్యాటలాగు ఉచితము.

మీరు వ్రాయు అర్డరు జాబులయందు 'ఆంధ్రభూమి' పేరు నుదహరించిన మాధరలమీద రూపాయకు ఒక అణా వంతున తగ్గించబడును.

టి. సి. నాగలింగప్ప అండు కంపెని,

280, వాల్టాక్సరోడ్, పార్కుటవున్ పోస్టు, మదరాసు.

ఏజంట్సు:—గుప్తా అండ్ కో, మెయిన్‌రోడ్, కాకినాడ.

# వెంకన్న తాత కుక్క

(33౨-వ పేజీ తరువాయి.)

టంతో ఒక్క ఉదుటున ఆగోతిలోకి దూకాను.

అలా దూకి, తల్లిపులొస్తుందన్న నాభయంకొద్దీ, నా ఆత్రుతకొద్దీ ఆమూడు పిల్లల్నీ, త్వరగా త్వరగా నడుముకట్టిన కండువావిప్పి అందులోపెట్టి నాలుగు చెంగులూ కలిపి మూటలాపట్టుకుని ఒక్క చూపు పైకి చూచాను ఎక్కేద్దామని. అంతే ఆచూపుతో అదివరకు మనస్సునావరించుకుని ఉన్న మాయ, మైమరపు గుండుదెబ్బకి రవీమని ఎగిరిపోయినట్టయింది. మెదలో ఏదో మెరుపుదెబ్బ కొట్టినట్టు కొట్టింది. ఒక్కక్షణంలో బిత్తరపోయాను. తలమీద పిడుగుబడ్డట్టయింది. నా తెలివితక్కువ నా కళ్ళెదుట నాట్యంజెయ్యటం మొదలు పెట్టింది-

దిగేటప్పుడు ఎక్కేసంగతి, ఎక్కే సాధనం, ఈగొయ్యిపైకెక్క రావడానికి వీలుగా ఉందా లేదా అన్న కాస్తంత యోచనన్నా కలుగలేదు. పులిపిల్లలవుపడ్డాయన్న ఉత్సాహమే, వాటిని ఏసర్కసువాళ్ళకో అమ్మేసి డబ్బు మూటగట్టుకోవడం ఉబలాటమే అయితే మట్టుకు- ఇంత బుద్ధిలోపమే! ఇంత తెలివితక్కువే! ఇంత మైమరపే! ఇలాంటి పొరబాటే! పీక నులిమేసుకునే బుద్ధి లోపమే! తలెగిరిపొయ్యే తెలివితక్కువే! ప్రాణం బలియిచ్చే పొరబాటే! ఈపని పుర్రెలో మెదడున్న, మానవుణ్ణైన నేను చేసినపనే! ఈమానవు డప్పుడప్పుడూ చేసే కొన్ని పొరబాట్లకి బుద్ధిలోపాలికీ అంతూ, లోతూ, లేదేమిటి?

ఇప్పుడు నాకీ వేదాంతమంతాను. అప్పుడీ యాలోచన లెక్కడ? ఈవేదాంతమెక్కడ? దిగిన ఉత్సాహమంతా ఎక్కలేని భయోత్పాతంలో, రానున్న మృత్యుప్రళయంలో, తుపానుల్లో దూదిపింజలా ఎగిరిపోయింది. ఆ స్థానంలో ఒక గాఢమైన భయం- చెప్పరాని ప్రాణభీతి ఆవేశించాయి. మెదడులో ఆలోచనలన్నీ నశించి ఒక శూన్యం ఆవరించుకుంది. అలా బహుశ 10, 15 నిమిషాలువుంటుంది. అప్పటికి ఆభయంతోనే కాస్త మరపులోనుంచి తెలివిలోబడి మనస్సు కూడబెట్టుకుని గొయ్యంతా కలయజూడ్డం మొదలెట్టాను. ఎక్కడన్నా ఒక చిన్న రంధ్రం ఆగోతి గోడని ఒక గూడులాంటి గొయ్యి, లేక ఒక చెట్టు వేరుగాని, ఒక డొంక తీగగాని కనపడతయ్యేమోనని- నా ప్రాణం రక్షించేవి.

ఉహూ! ఎక్కడా మాట్లాడగూడదు. నున్నగాసిమ్మెంటు చేసినట్టుంది. గొయ్యం తాను. ఏమట్టయినా అయితే చేతుల్తోనయినా కాస్త మట్టి కెక్కరించి ఎక్కడానికి కాస్త గూడు లాగయినా చేసుకోవచ్చు. కాని కఠినపాషాణం. పైకి చూశాను ఏవన్నా కొమ్మలురెమ్మలు తీగలు కాస్త ఎగిరితే చేతికందేటట్టున్నయ్యేమోనని. అవిగూడా ఎక్కడా లేవు-ఎక్కడో నా కందని పై అంచుల్ని తప్పించి- నాపాపిష్టిమతి.

పోనీ ఆతుపాకీతోనయినా దిగానా. కైజారుతోనన్నా దిగానా! ఆతుపాకి కుందాతోనో, ఆ కైజారుతోనో ఒకటిరెండు చిన్న గోతులుచేసుకుని ఎక్కరాగలిగుందునే. ఈ నా పరీక్షంతా- ఇంతసేపు వర్ణించానుగాని- ఒకటి రెండు నిముషాల్లో అయిపోయింది.

ఇక లాభంలేదని నిరాశచేసుకుని రాబొయ్యే ప్రళయాని కెదురు చూస్తూ, చేతులో వేళ్లాడుతూ ఉన్న ఆపిల్లల్ని కిందపడేసి. మీ మూలాన్నేగదా నాకొంపింత కూలింది అనుకుంటూ, నిలవబడ్డానికి గూడా ఓపిక లోపించి ఆగోతిలో అలా కూలబడ్డాను.

ఏదో ఆలోచనమీద ఆలోచన, ఆ ఆలోచనలవెనుక శూన్యం. చలనంలేని శూన్యం. ఆపులిని, అది మీదబడ్డాన్ని తలుచుకుంటే వొళ్లు కంపమెత్తిపోయి, నుచ్చె

మటలు పోసేస్తున్నాయి.

మనస్సంతా బ్రహ్మాండమైన భయావేశంతో ఊగిపోతూఉంది. మరుక్షణం నిశ్చైతన్యంగా నిలవబడిపోతూఉంది. ఆటయిములో నా కళ్లు చూస్తున్నయ్యా, నా చెవులు వింటున్నయ్యా అని నాకు సందేహం. భరించలేని ఈ ప్రాణభీతి బాధకంటె వెంటనే ఆపులివచ్చి ఒక్కసారిగా చంపేస్తే బాగుండుననిపించింది. ప్రాణపోకడ కంటే పోతుందనే భీతి ఎంతదుర్భరమో ఆనాడు అనుభవానికొచ్చింది. ప్రాణంపోవడం ఇంతబాధగా ఉంటుందా అనిపించింది. ఎంతయినా ఒక నిముషంలో ముగిసిపోతుందిగా. ఈభీతి అలాకాదే ఇంతని చెప్పలేనంతసేపూ నమిలేస్తూనే ఉంటుందే.

ఇక తలపులా ఒక్కటేతలపు. ఆ ఆడపులి రావడం. అందులో క్రొత్తగా యీనినపులి. మనుష్యుణ్ణి పసికట్టడం. అడివి దద్దరిల్లేటట్టు ఒక్కసారి గాండ్రించడం. ఒక్క గెంతుతో గోతిలోకిదూకడం. నన్ను తనపిల్లల్ని- తనుక్రొత్తగా కనుకున్న ముద్దుబిడ్డల్ని- అపహరించడానికొచ్చిన, హానిచెయ్యడానికొచ్చిన నన్ను అతి భయంకరంగా చీల్చి, చెండి, చంపి నారక్తపానంచేసి నాశవంతో చెలగాటలాడ్డం. ఎన్నిసార్లు తనుచంపిన జంతుకళేబరాల్తో పులి చెలగాటలాడ్డం చూడలేదు నేను. ఇవే నా కళ్ళముందు గెంతులేశే దృశ్యాలు. నా తెలివితక్కువకి నన్ను నేనే తిట్టుకుంటూ దీనంతకీ కారణమైన పులిపిల్లల్ని తిడుతూ, అపశకునం పలికిన ఇంటిదగ్గరాడదాన్ని తిడుతూ, ఎదురొచ్చిన పిల్లిని తిడుతూ అలాపై చూపులు చూస్తున్నాను అర్థంలేకుండాను.

ఇంతసేపూ నావిపరీతావస్థలో నేను పడిపోయి నాభైరవుడున్నాడన్న సంగతిగూడా మరిచిపోయ్యాను. నేనెంతసేపటికీ పైకిరాకపోవడంచూసి కాబోలు మాభైరవుడు లోపలికి తొంగిచూచాడు. ఆశబ్దానికి నేనూ ఉలిక్కిపడి- పులి ఉలుకేగా ఎంతసేపూను లోపల- భైరవుడేనని చూచి తమాయించుకుని భైరవుడివైపు చూచాను ఎంతో దైన్యంతోను, సంకటంతోను. భైరవుడూ ఈవేళతో నీకూ నాకూసరి, మనరుణం తీరిపోయిందన్నట్టు. దాంతో నా వెలవెలబోయే ముఖంలో, దైన్యంనిండిన చూపుల్లో నాభైరవుడు నాస్థితిఅంతా- నా అసహాయస్థితి, అపాయస్థితి-అర్థం చేసుకున్నాడు గాబోలు పూర్తిగాను. వెంటనే తలదిగాలువేశాడు. మామూలుగా ఉండే ఆ కళ్ళల్లో ఒకవిధమైన జాలి, నిరుత్సాహం, నాకుగాను పడే ఆత్రుత నిరాశ నిస్పృహా అన్నీ ఒక్కసారి అలుముకున్నాయి. అలాచూచి ఒకటిరెండుసార్లు మూల్గాడు ఎదో బాధపడుతూఉన్నట్టు- నీ


# వైద్యయోగరత్నావళి

450 పుటలు — మూడు రూపాయిలు.

మద్రాసు సెంట్రల్ బోర్డు ఆఫ్ ఇండియన్ మెడిసిన్ మెంబరు బ్రహ్మశ్రీ పండిత ములుగు రామలింగయ్యగారిచే సంపాదితము. ఇందు గవర్నమెంటువారు 1936-వ సంవత్సరమున నూతనముగ ప్రకటించిన ఆథరైజుడు లిస్టు (List of Raw drugs & Medicinal preparations of Indian Medicine for use in the institutions of Indian Medicine issued under G. O. No. 2411, P.H., dated 4th October 1929) 8-వ కూర్పు ప్రకారము ఆయుర్వేదౌషధముల ప్రకరణము లన్నియు జేర్పబడి వివరింపబడినవి. అనుబంధములో మరికొన్ని ఆయుర్వేదయోగములును, కొన్ని ముఖ్యమగు యునానిసిద్ధయోగములును జేర్పబడినవి. మరియు నిందు వ్యాధుల కేయేయౌషధము లుపయోగింపవలసినదియు వివరింపబడినది.

ఆంధ్రభూమి బుక్ డిపో- వేపేరి, మద్రాసు.

సంగతి నాకు బాగా అర్థమయిందిలే అని నాకు చెపుతున్నట్టు. ఆహా! నా భైరవుడికి నామీదెంత విశ్వాసం, ఎంత ప్రేమ! ఎందుకో నన్ను గురించి మా భైరవుడికంత ఆందోళనా, బాధా.

ఇంతట్లో దూరాన్ని గాండ్రుమని వినబడ్డది. ఎగిరి గెంతినంతగా వొక్కసారి త్రుళ్ళిపడ్డాను. ఇంకేముంది? మన కీలోకంలో నూకలు ఈబొందితో బంధం ఘంటల్లో పోయి నిముషాల్లో కొచ్చింది. ఇంకో నిముషానికో, రెండు నిముషాలకో ఈజీవిత మిక సరి. ఈగోతి కిక్కడ బలి. అంతే అంతే! మరణదేవత, యమకింకరులు భయంకరాకారంతో ఆడ్డం మొదలుపెట్టారు నా కళ్ళెదుట- రక్తవర్ణంతోనూ, నీలాంబరాలతోనూ! ఆభీతితోనే ఆనిస్పృహతోనే ఆశూన్యదృష్టితోనే వొక్కసారి పైకిచూచి భైరవా అని వొక్క కేక వెయ్యకుండా ఉండలేక పోయాను- మూల్గా కేకా అన్నట్టుగాను, భయము బాధా కలిసి పైకితోసుకొచ్చినట్టుగాను.

ఆగాండ్రుశబ్దంతో భైరవుడు గూడా అదిరిపడ్డట్టున్నాడు. అదిరిపడి తేరుకున్నాడు గాబోలు. అప్పుడు భైరవుడికళ్ళల్లో వొక చైతన్యం, ఒక మిల మిల, వొక కాంతి మెరిసాయి- వేటలో జంతువుని చూసినప్పటిలాగ. భైరవుడలా తేరుకునేసరికి, నామెదలో మెరిసింది వొక ఆశాలత. ఇదే ఆఖరుఅశ. ఆఖరుఅధారం. వొక్కటేఆశ. వొక్కటే ఆధారంగూడానూ. నన్ను నా భైరవుడు కాపాడగలడేమోనని, ఎలాగైనా ఈభయంకరమృత్యువునుండి, ఈ భీకర వ్యాఘ్రకరాళదంష్ట్రిలనుండి తప్పించగలడేమోనని !

మళ్ళీ నిరాశ. పాపం భైరవుడు మాత్రం ఏం చెయ్యగలడు? ఎలా తప్పించగలడు ఏమాత్రమూ వొకరు తప్పించగలిగే స్థితిలో లేమే మన మని. మళ్ళీ వొకసారి పైకి చూచేసరికి- మళ్ళీ వొక ఆశాకిరణం. ఈసారి భైరవుడిలో వెనుకటికంటె చైతన్యం. అతడి కళ్ళల్లో వెనుకటికంటె వికాసం కనుపించాయి నాకు. ఏదో నిశ్చయాని కొచ్చినట్టుగా కనుపించాడు నాకు భైరవుడు-ఆ ఆకారంలోను, ఆ చలనంలోనూ.

ఇంతలో ఇంకొంచెం దగ్గరగా మరొక గాండ్రుశబ్దం వినిపించింది. ఇంకొక అరనిముషానికి ఇంకొకటి. దాంతో నాకు పూర్తిగా మతిపోయింది. బుద్ధి శూన్యమైపోయింది. నావొళ్ళు నాపట్టుతప్పి పోయింది. ఇంకొకలోకంలోకి ఎగిరిపోతూన్నట్టనిపించింది. యుద్ధభూమిలో, శత్రుపక్షంవారి షెల్సు వొక్కొక్కటి తనకు దగ్గరదగ్గరగా పడి ప్రేలుతూఉంటే కదలమెదలలేని సైనికుడిలా ఉంది నా స్థితి అప్పట్లో. నాలుగోషెల్లు (గాండ్రు) నానెత్తినపడి నేను సహస్రభిన్నాలై పోతాను. ఈప్రాణ మేలోకంలోకో, ఈ కళేబర మేకడుపులోకో. నేను దొంగిలించదలచు

గళ్ళచీర - 100పుటలు - అణాలు 8

తెనుగుకుటుంబాలలో నిహితమైవున్న మాధుర్యాన్ని
ప్రస్ఫుటంచేసే ఆరుచిన్నకథల సంపుటి.

కథలశీర్షికలు :

1. గళ్ళచీర, 2. అమ్మమ్మ, 3. కాఫీ, 4. బాల్యస్నేహం,
5. అత్తాకోడళ్ళు, 6. పెళ్ళిచెడగొట్టిన అవధాని.

రచయిత :

పురాణం కుమారరాఘవశాస్త్రి, బి.ఎ.

ఆంధ్రభూమి బుక్ డిపో— వేపేరి, మదరాసు.

కున్న ఈపులికూనలే ఇంకొక క్షణానికి నారక్తంతో, నామాంసంతో విందుగుడుస్తూ ఉంటాయి. ఇలా అనుకుంటూ ఆపడబోయే పిడుగుకోసం కాచుకూచున్నాను.

కాని ఆపిడుగు పడలేదు. నాలుగోసారి పులి అరిచి గోతిని సమీపించేలోపునే మాభైరవుడొక్కసారి విజృంభించి భూమి అదిరిపోయేటట్టు, అడివి దద్దరిల్లేటట్టు భీకరంగా మొరిగి అలా మొరుగుతూనే వొకదూకు దూకాడు పులివచ్చేవైపుకి. ఇంతవరకూ మాభైరవుడంతలా నవనాడులూ, సర్వేంద్రియాలూ కూడదీసుకుని గర్జించడం వినలేదు నేను. ఆ తర్వాత గూడా వినలేదు. అలా దూకినవాడు మరినాకు కనబడలేదు. ఆ మొరుగు వెనక్కాలే పులిగాండ్రు శబ్దం. ఈసారి వెనకటికంటె దగ్గరగా వినిపించడం మాని నేనున్న చోటికి కొంచెం దూరంగా వినిపించిందని నాభ్రమ. భ్రమో నిజమో ఇంకొకసారితో తేలాలి. మరునిముషానికి ఇంకాకొంచెం దూరమైంది ఆపులిగర్జన. మాభైరవుడి మొరగడంగూడాను. దూరదూరంగా పోతూ వినబడుతూఉంది వొకజంతువు ఇంకో జంతువుని అతి తీవ్రంగా తరుముతూ ఉన్నట్టయే శబ్దం. ఎండుటాకుల మీాద పరుగెడుతున్న ఆచప్పుడు వినబడుతూనే ఉంది- క్రమక్రమంగా తగ్గిపోతూనూ. అమ్మయ్య అనుకుని ఇంకొక కొన్ని ఘడియలీ ప్రాణానికి పరిమితనుకుంటూ వొకపాతికభాగం ఈప్రపంచంలోపడ్డా.

హృదయంలో వొక చిన్న ఆశాజ్యోతి వెలిగింది. రక్షింపబడగలనేమోనని. కాని వెంటనే ప్రశ్న ఎలా అని? అవును నిజమే ఎలాగు? మాభైరవుడుమాత్రం పులిదృష్టిని నానుంచి తప్పించేసి, తనమీాదికాకర్షించుకొని ఆపులినిఅలా లాక్కెళ్లాడు, అంతవరకు బాగానే ఉంది. కాని నేను తప్పించుకునేదెట్లా నేనీలోపున బయటికి ప్రాకగలిగితేగదా నాభైరవుడి ఈప్రజ్ఞకి, ఈ ఘనకార్యానికి సాఫల్యం. అదేగా అసలు సమస్య నేను బైటికిరావడం. రాగలనేగాబోలు, తను పులిని తిప్పలుపెట్టి తిప్పేలోపుగా నేను బయటపడగలననే గాబోలు నాభైరవుడి ఆశ. పాపం, ఎంత వెర్రి అమాయకత్వం. కాని యిలానన్ను రక్షించబోయి తను గూడా ఆహుతైపోడుగదా ఆపురిటింటి పులిచాన ప్రచండక్రోధానలజ్వాలకి.

పోనీ ఏమన్నా దారిదొరుకుతుందేమో ఏదన్నా కొత్త ఉపాయం కొత్తసాధనం. కనబడుతుందేమోనని తిరిగి ఆగోతిని, అడుగుభాగాన్ని, గోడల్ని, పైభాగాని అంతా అతి సూక్ష్మంగా పరిశీలించాను. ఊహూ వొకలవలేశం సందుదొరికితేనా. దారీలేదు- తెన్నూలేదు. రెట్టించిన నిరాశతో నిస్పృహతో మళ్ళీ కూలబడ్డాను మనగతింతేనని. విధికి తలొగ్గి.

క్రమక్రమంగా జంతువుల పరుగుశబ్దం తగ్గిపోయింది. ఆఅడివిలో ఏమూల ఎంత తిప్పలు బడుతున్నాడో నాభైరవుడు ఆబెబ్బులితోటి.

—సశేషము.


## ఆలసించిన దొరకని హాస్యగ్రంథాలు

5 అణాల పోస్టుబిళ్లలు పంపితే

1. పెళ్లాన్ని ఎలాపిలవడం 2. అనుమానాలు ఆయన - ఆవిడ, 3. ధ్రువ, 4. చింకిజోడు, 5. తాళంచెవి తగాదా.

అనే ఐదు కడుపుబ్బ నవ్వించు హాస్యగంథాలు పోస్టేజి మేమే భరించి మీాకు పంపిస్తాము.

—నేడే పంపించండి—

ఆంధ్రభూమి బుక్కుడిపో, వేపేరి పోస్టు, మద్రాసు.